## కాళేశ్వర గర్భాలయం మూసి ప్రైవేట్ సాంగ్ షూటింగ్ !?

భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు

2 లో




# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 21 | జనవరి | 2025 | పేజీలు : 18


## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి
# వారధిగా ఉండాలి

### సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్పీ శబరీష్



ములుగు సూర్య ప్రతినిధి, జనవరి 20 ( మేజర్ న్యూస్) : పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా కథనాలు రాయాలని ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో సూర్యదినపత్రిక



## ప్రజా సమస్యల పరిష్కారదిశలో
# 'సూర్య' పత్రిక ముందుండాలి

### సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి సీతక్క

ములుగు సూర్య ప్రతినిధి, జనవరి 20 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రజా సమస్యల పరిష్కారదిశగా సూర్యదినపత్రిక ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సూర్య ఉమ్మడి బ్యూరో బచ్చు, పురుషోత్తం, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చేతులు మీదుగా సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ సూర్య దినపత్రిక ఆవిర్భావం నుండి బిసి సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం,



3 లో

## పల్లె ప్రకృతి వనాలపై పట్టింపేది

పరశురాంపల్లి ప్రకృతి వనంలో కనిపించని చెట్లు

పేరుకుపోయిన చెత్తాచెదారం పెరిగిన పిచ్చి మొక్కలు

నర్సరీ లోనే ఎండిపోతున్న మొక్కలు

బడాబాబుల బహుళ అంతస్థులకు

## రూల్స్ వర్తించవా..!

ప్లాన్ ఇంటి నిర్మాణం కోసం..

కట్టేది మాత్రం కమర్షియల్

6 లో





2 లో

## వర్గీకరణపై మాట ఇచ్చి తప్పొద్దు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ



వాణిజ్య బ్యాంకులకు ధీటుగా

## రుణాలు మంజూరు చేస్తున్న డీసీసీబీ

డీసీసీబీ మహాజన సభలో

టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

2 లో

# ప్రజా సమస్యల పరిష్కారదిశలో సూర్య పత్రిక ముందుండాలి



మొదటి పేజీ తరువాయి..

రాజ్యాధికారంలో సామాజిక న్యాయం అనే అంశంతో మండలాల వారిగా సదస్సులు నిర్వహించి బిసిల చైతన్యం చేసేందుకు కృషి చేసిందన్నారు. అదే విదంగా ఇకముందు కూడా ప్రజల సమస్యలను వెలికితీస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య మండలాల రిపోర్టర్లు పెండ్యాల ప్రభాకర్, చింతల సంపత్, మహ్మద్ రఫీ, కొత్తగట్టు సంతోష్ కుమార్, కొండ్రాతి గణేష్, చంద్రగిరి మురళీకృష్ణ, స్నేహ కుమార్, పంతంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

2025 క్యాలెండర్ ను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ పాత్రికేయులు నిస్వార్ధంగా, స్వేచ్ఛగా, నిజాయితీగా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్యాపత్రిక ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, ములుగు జిల్లా ప్రతినిధి అంకం వినయ్ కుమార్, మండలాల రిపోర్టర్లు పెండ్యాల ప్రభాకర్, కొత్తగట్టు సంతోష్ కుమార్, చింతల సంపత్, మహ్మద్ రఫీ, కొండ్రాతి గణేష్, చంద్రగిరి మురళీక్రిష్ణ, స్నేహ కుమార్ పాల్గొన్నారు

## కాళేశ్వర గర్భాలయం మూసి ప్రైవేట్ సాంగ్ షూటింగ్ !?

### భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు



మహాదేవపూర్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య : దక్షిణ కాశిగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవస్థానం లో దేవాదాయశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారు. సోమవారం గర్భగుడి తలుపులు మూసి ప్రైవేట్ పాట షూటింగ్ నిర్వహించడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.. ఆలయ సంప్రదాయాలను తుంగలో తొక్కి ఎలాంటి అనుమతులు లేకుండా అధికారులకు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని భక్తులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ప్రపంచంలో ఎక్కలేని విధంగా ఒకే పాన పట్టంపై రెండు శివలింగాలు దర్శనమిస్తాయి. ఒకటి కాలేశ్వరం శివలింగం కాగా, మరొకటి యముడు రూపంలో శివలింగం ఉంటుంది. ప్రైవేట్ పాట చిత్రీకరణ కోసం దాదాపు పది నుంచి పదిహేను నిమిషాల పాటు ఆలయ తలుపులు మూసి పాట చిత్రీకరించారు. ఎంతో ప్రాచర్యం, విశ్వాసం కలిగిన ఈ ఆలయంలో ఎలాంటి ఫోటోలు వీడియోలు చిత్రీకరించివద్దని అధికారులే పెద్దపెద్ద అక్షరాలతో బోర్డులను ఏర్పాటు చేశారు.అవి కేవలం సామాన్యులకు మాత్రమే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఆలయ అధికారులు గర్భాలయంలో సినిమాలు చిత్రీకరించినప్పుడు దేవదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారుల అనుమతి తీసుకోవాల్సింది ఉండగా ఇక్కడి అధికారులు కొందరి మన్ననలను పొందడానికి వారికి ఇష్టం వచ్చినట్టు మౌకిక అనుమతులు ఇస్తూ ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని భక్తులు వాపోతున్నారు. ఆలయానికి సంబంధించిన ఒక ఉద్యోగి అన్నీ తానై నడిపిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఆ ఉద్యోగి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వతాస్తు పలుకుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు దృష్టి సారించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# వాణిజ్య బ్యాంకులకు ధీటుగా రుణాలు మంజూరు చేస్తున్న డీసీసీబీ

## డీసీసీబీ మహాజన సభలో టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



వర్ధన్నపేట ,20జనవరి(మేజర్ న్యూస్ సూర్య): వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాలుగా డీసీసీబీ ద్వారా ఋణసేవలు అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అన్నారు.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అధ్యక్షతన సోమవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక,ఆర్ధిక సంవత్సరం 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్,బ్యాంకు యొక్క జమ,ఖర్చు, లాభనష్టాలు,ఆస్తులు,అప్పులు మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల,చేనేత సహకార సంఘాల,ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామని,కేవలం వ్యవసాయ ఋణాలు మాత్రమే కాకుండా కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాలుగా ఋణ సేవలు అందిస్తున్నామని,డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలిపారు.అందరి సహకారంతో ఈ బ్యాంక్ టర్నోవర్ 893 కోట్ల నుండి 2000 కోట్ల టర్నోవర్ మైలురాయి దాటిందని తెలుపుటకు సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తమకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ బ్యాంకు తరపున కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు,కంది శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి,కాకిరాల హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్, గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దొంగల రమేష్,నాయిని రంజిత్,మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాలరావు,పోలిపాక శ్రీనివాస్,కే నరేందర్, ఎలుగం రవిరాజా,సంజీవరెడ్డి,డీజీఎం అశోక్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్,మార్క్ ఫెడ్ చైర్మన్ రంగారావు,డిసిఓలు కోదండరాం,వెంకటేశ్వర రావు, రాజేందర్ రెడ్డి,వాల్యా నాయక్,సర్దార్ సింగ్, నాగమణి,అగ్రికల్చర్ జేడి విజ్ఞాన్,విజయ్ భాస్కర్, సురేష్ కుమార్,ఫిషరీస్ ఎడిలు హరీష్,రాజు, డీజీఎం అశోక్,నాబార్డ్ చంద్రశేఖర్,ఏజీఎంలు,కృష్ణ మోహన్,మధు, రాజు,గంప స్రవంతి,గొట్టం స్రవంతి, ఉమ్మడి జిల్లా పాక్స్ చైర్మన్లు,ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలకు రండి

## విద్యార్థుల ఇండ్లకు వెళ్లి అధ్యాపకుల వేడుకోలు



శాయంపేట, జనవరి 20, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఎవరైతే కళాశాలకు హాజరు కాలేకపోతున్నారో వారి ఇళ్లల్లోకి వెళ్లి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ ఇచ్చారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కళాశాలకు రావడం ద్వారా ముఖ్యమైన ప్రశ్నలని నేర్చుకొని పరీక్షలలో విజయం పొందవచ్చునని వివిధ కారణాలతో ఇంటి దగ్గర ఉంటున్న విద్యార్థినీ విద్యార్థులకు కళాశాలకు రమ్మని తెలియజేశారు .విద్య విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు నాంది అని ఈ నలబై రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జి సునీల్ కుమార్, జి హిమబిందు, సిహెచ్ వేణు,బి సౌజన్య పాల్గొన్నారు.


# పల్లె ప్రకృతి వనాలపై పట్టింపేది




గణపురం రూరల్, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య: గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు ప్రస్తుతం వెలవెలబోతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలతో చెత్తాచెదారం నిండిపోయి దర్శనం ఇస్తుంది. మండలంలోని పరశురాం పల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం ఇందుకు నిదర్శనం అదేవిధంగా సమీపంలో ఉన్న నర్సరీలో కూడా



పంపిణీ చేయని మొక్కలు ఎండిపోయి కనిపిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పల్లె ప్రకృతి వనం పరిస్థితి మరి దయనీయంగా ఉంది. చుట్టూ ఫెన్సింగ్ ఉన్నప్పటికీ పల్లె ప్రకృతి వనం లోపల మాత్రం చిత్తడిగా మారింది. అటువైపు వెళ్లే వారే లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలను సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



# తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోండి




### విమల్ సీడ్స్ వాడండి...అధిక దిగుబడి సాధించండి

### తెలంగాణ రాష్ట్ర రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

### వజ్రం 2244 ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల

పరకాల, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. కొత్త సాంకేతికతతో తయారైన విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 అనే వంగడం పరకాల లోని మణికంత ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్ ద్వారా కొనుగోలు చేసిన విత్తనాలు గోరుకొత్తపల్లి మండ లం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన






తనుగుల రమేష్ అనే రైతు పెట్టడం జరిగిందని తెలిపారు. మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో మిరపకాయలు పడ్డాయని రైతు అధిక దిగుబడి సాధించడం ఖాయమన్నారు. రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఖాతా బాగా కాసిందని కింది నుండి పై దాకా ఒకే విధంగా బాగా కాపు కాసి చెట్టు వంగిపోయిందని పేర్కొన్నారు. చుట్టుప్రక్కల 25 గ్రామాల నుండి వచ్చినటువంటి సుమారు 400 మంది రైతులు వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి,తమ యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. పంటలకు సంబంధించి నటువంటి వివిధ వివరాలను రైతులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్, మణికంత ట్రేడర్స్ శ్రీరాం రవీందర్, విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు,నాగుర్ల విక్రమ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# వర్గీకరణపై మాట ఇచ్చి తప్పొద్దు

హనుమకొండ , జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: సోమవారం హనుమకొండ జిల్లా వేయి స్తంభాల గుడి దగ్గర నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వేల గొంతుల లక్ష డప్పుల భారీ ప్రదర్శనతో దద్దరిల్లింది. మాదిగ దండోరా ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం మందకృష్ణ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి చేతులు జోడించి నమస్కారం చేసి నివాళులు అర్పించారు. అనంతరం మిట్టపల్లి సురేందర్ అధ్యక్షతన సభ ప్రారంభం కాగ తాటికొండ రాజయ్య మాదిగ మాట్లాడుతూ లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమంలో పాల్గొని కృష్ణ మాదిగ తయారు చేసిన భాణము నేను అన్నారు. మాదిగ అస్తిత్వాన్ని కాపాడడానికి కృష్ణన్నతో మాదిగ రిజర్వేషన్ కోసం కలిసి ప్రయాణం చేశానని, మాదిగ సోదరులు కృష్ణ మాదిగకు తోడుగా ఉండడం వలన మాదిగ రిజర్వేషన్ సాధించుకున్నామని అన్నారు. పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ న్యాయమైన డిమాండ్ మేధావులు అంటున్నారని,తాను సీక్రెట్ ఏజెంట్ను కాదు వయోలెంట్ ఏజెంట్ అన్నారు. నమిండ్ల శీను మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాట ఇచ్చిందంటే ఏబిసిడి రిజర్వేషన్ ఎన్ని శక్తులు అడ్డు వచ్చిన మన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏబిసిడి వర్గీకరణ చేసి తీరుతుందని అన్నారు. కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖు రోజున వేల గొంతుల లక్ష డప్పులు సభను విజయవంతం చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో ఒక్క మాల కులం తప్ప అన్ని కులాలు ఏబిసిడి వర్గీకరణకు మద్దతు తెలిపాయని అన్నారు. ధర్మం న్యాయం సమాజం మొత్తం మాదిగల వైపు ఉన్నదని, ఒక మాల కులం మాత్రమే ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేక పోరాటం చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో జెడ్పిటిసి స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు వచ్చానంటే మాదిగ సోదరుల అండ దండలతోనే జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణ చేసి తీరుతామని గత నోటిఫికేషన్ లోనే ఏబిసిడి వర్గీకరణతో ఉద్యోగ నియామకాలు చేస్తామని ప్రకటించి మాట తప్పారని అన్నారు. కానీ మాట నిలబెట్టుకోకపోగా మాల కులస్తుల ఒత్తిడికి తలొగ్గి ఏబిసిడి వర్గీకరణ చేయలేకపోతున్నారని అన్నారు. భారతదేశంలో



అన్ని కులాలు మతాలు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా ఉన్న ఈరోజు మనం రోడ్డెక్కి వర్గీకరణ కోసం పోరాడుతున్నామంటే ఒక్క మాల కులం మద్దతు ఇవ్వకపోవడం వల్లే భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక్క మాల కులం ఆరోజు అడ్డుతగలగా ఇప్పుడు వారి కుమారులు అడ్డుతగులుతున్నారని అన్నారు. అంతేకాకుండా ఒక్క వివేక్ వెంకటస్వామి కుటుంబంలోనే మూడు పదవులు ఉన్నాయని కర్ణాటకలో మల్లికార్జున్ ఖర్గే కుటుంబానికి మూడు పదవులు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీలో సోనియాగాంధీ కుటుంబానికి మూడు పదవులు ఉన్నాయని ,మిగతా ఏ కులాలకు మూడు పదవులు లేవని అన్నారు. మాజీ రాష్ట్రపతి కే ఆర్ నారాయణ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజశేఖర్ రెడ్డి రేవంత్ రెడ్డి ఇప్పుడున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగానే ఉన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కవి గాయకులు మిట్టపల్లి సురేందర్, పృథ్వీరాజ్ యాదవ్, మంద కుమార్ మాదిగ, బొట్ల బిక్షపతిమాదిగ ,మంద కుమార్ మాదిగ, ఏపూరి సోమన్న, చెలిమల సుధాకర్ మాదిగ, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నమిండ్ల శ్రీనివాస్ ,ఆరూ రీ రమేష్ కొండేటి శ్రీధర్ ,తాటికొండ రాజయ్య ,మెట్టు శీనన్న మాదిగ , గోనెప్రకాష్ రావు, బుర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమంగా రాణించేలా తీర్చిదిద్దాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

శాయంపేట, జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య: పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేజీబీవీ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట సామగ్రిని భద్రపరిచిన స్టోర్ రూమును పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కేజీబీవీలో వసతి సదుపాయాలతో పాటు చదువుల గురించి కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ విద్యార్థినులకు నోట్ బుక్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులను కొనసాగించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు, శాయంపేట కేజీబీవీ స్పెషలాఫీసర్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.









## ఇంటింటి సర్వేను పక్షపాతం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

రాయపర్తి జనవరి 20 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పక్షపాతం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం మండలంలోని గన్నారం గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ సత్య శారదా దేవి పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామస్తులతో కలిసి ఆమె మాట్లాడారు ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు వాటి పరిష్కారం కోసం సూచనలు చేశారు లబ్ధిదారుల ను ఎంపిక చేసే విషయంలో ఎలాంటి పక్షపాతం లేకుండా అవకతవకలు లేకుండా పకడ్బందీగా పారదర్శకంగా సర్వే చేపట్టాలన్నారు విధి నిర్వహణలో ఆల సత్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె అధికారులను హెచ్చరించారు ఆమె వెంట ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పీ సీఈవో రామ్ రెడ్డి ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ప్రత్యేక అధికారులు నాగమణి సర్వే టీం అధికారులు తదితరులు పాల్గొన్నారు







# గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి



**ఈ నెల 21 నుండి 24 వరకు**

**గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి**

**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ**

**అంకిత భావంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 20,మేజర్ న్యూస్ (సూర్య ): ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి≈ తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాల న్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ,వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

**గ్రామ,వార్డు సభల్లో హెల్ప్ డెస్క్ లను**

**తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**గ్రామ,వార్డు సభల్లో కొత్త దరఖాస్తుల స్వీకరణ**

**అధికారులందరు సభల నిర్వహణలో**

**సమర్థవంతంగా పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ,వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, అన్ని మండల, వార్డు స్థాయి క్లస్టర్ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామ,వార్డు సభల నిర్వహణపై జూమ్ మీట్ (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ,వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు నీడ, టెంట్ లు, కుర్చీలు, బల్లలు, తివాచీలను పరచాలని తెలిపారు. తాగునీరు వంటి తదితర మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ, వార్డు స్థాయిలో ఎటువంటి సమస్యలకు తావివ్వకుండా సమయానుగుణంగా జరిగేలా చూడాలని, ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామ,వార్డు సభల బృందంలో ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ, ఫీల్ అసిస్టెంట్, క్లస్టర్ అధికారి ఉంటారన్నారు. సభల ప్రారంభానికి ముందు ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని ఖచ్చితంగా చదివి, వినిపించాలని తెలిపారు. సభలకు హాజరయ్యే ప్రజల నుంచి సంతకాలను సేకరించాలని, అలాగే హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని, ఆ హెల్ప్ డెస్క్ ల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు.రైతు భరోసా సర్వే అర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీ-సేవా దరఖాస్తుల జాబితా, సర్వే పరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా, ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏ ఒక్క జాబితాలో కూడా తప్పిదాలకు గురికావొదన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సభల పట్ల విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. పథకాలను ఎంతో జాగ్రత్తగా ప్రాధాన్యతతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదే విధంగా హెల్ప్ డెస్క్ ల వద్ద కొత్త దరఖాస్తులు, సర్వే పరిశీలన అభ్యంతరాల రిజిస్టర్ లను తప్పనిసరిగా సరైన విధంగా నిర్వహించాలని, ఆ రిజిస్టర్ లలో ప్రతిది నమోదు చేయాలని, వాటిని ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు. సభల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, సమర్థవంతంగా పనిచేయాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రతి గ్రామ,వార్డు సభల్లో పటిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామసభలు

**ఎంపీడీఓ లక్ష్మి ప్రసన్న**



హనుమకొండ , జనవరి 20 సూర్య న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26నుండి ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు వేలేరు ఎంపీడీఓ లక్ష్మి ప్రసన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వివిధ శాఖల అధికారులతో ప్రజా పాలన దరఖాస్తుల పై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు.సర్వే అనంతరం వీటిని గ్రామసభల్లో ఆమోదించడం ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉందన్నారు.గ్రామ సభల ద్వారా అర్హుల ఎంపిక ఉంటుందని, మంగళవారం నుంచి గ్రామసభలు పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రత్యేకాధికారుల సమక్షంలో జరుగుతాయని తెలిపారు.మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లక్ష్మి ప్రసన్న, ఎంపిఓ విమల పాల్గొన్నారు.

# బడాబాబుల బహుళ అంతస్థులకు రూల్స్ వర్తించవా..!

**ప్లాన్ ఇంటి నిర్మాణం కోసం.. కట్టేది మాత్రం కమర్షియల్**

**హౌస్ ప్లానింగ్ తో సంబంధం లేదు మేము కట్టిన ప్రకారమే హౌస్ ప్లాన్**

**నోటీసులు ఇస్తాం పనులు ఆపము**

**గడువు తీరితేనే యాక్షన్ ప్లాన్ అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**సెట్ బ్యాక్ తో సంబంధం లేదు నిర్మాణం చేస్తామంటున్న యజమానులు**



నర్సంపేట, జనవరి 20,మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణం గడచిన కొన్ని ఏండ్లుగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. దానికి అనుగుణంగా కొత్త కొత్తగా అన్ని రకాల వ్యాపారాలు సైతం పుట్టుకొస్తున్నాయి. నర్సంపేటకు మెడికల్ కళాశాల రాకతో ప్రైవేట్ ఆసుపత్రులు కిరాయి ఇంటి నుండి సొంత ఇంటికి మారేలా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. వారి ఆర్థికాభివృద్ధి కోసం ఈ మధ్య ఆసుపత్రి ఛార్జీలు కూడా పెంచిన సంగతి తెలిసిందే. అదంతా బాగుంది అది వారి వ్యక్తిగతం అనుకుందాం. అందరిలా పర్మిషన్ తీసుకుని నిర్మాణము చేస్తే ఎవరికి ఏ సమస్య లేదు. వారి పర్మిషన్ ఒకలా ఉంటే నిర్మాణము ఇంకోలా చెయ్యడమే ఇక్కడ ప్రధాన సమస్య. చుట్టుపక్కల వాళ్ళు పిర్యాదులు చేసినా వారికి పటింపు ఉండదు. పార్కింగ్ కోసం సెల్లర్ అంటూ పర్మిషన్ తీసుంటారు. అక్కడ చిన్న గదులు నిర్మిస్తారు. చుట్టూ సెట్ బ్యాక్ ఉండాలి అంది వారికి అవసరంలేదు ఎందుకంటే వారు బడాబాబులు కదా వారు ఎది అనుకుంటే అది జరగుతుంది అని ధీమా కావచ్చు. అందుకే ప్రభుత్వ భూమిలో సర్వే నెంబర్ 702 లో నిర్మాణం చేసిన,డ్రైనేజ్ అనుకోని కట్టిన, నిర్మాణ సమయం లో వాడుకున్న నీరు రోడ్డు మీద ఆగిన వారికి ఏ బాధ లేదు ఎందుకంటే వారు బడాబాబులు కదా. అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తే నోటీసులు ఇచ్చి నేలమట్టం చేస్తాం.ఇది మున్సిపాలిటీ యంత్రాంగం చెప్పే మాట కానీ ఆ మాటలుచేతల వరకు రావడం లేదు. 'మూటలు' అందితే చాలు అక్రమమైనా సక్రమమైపోతున్నాయి.మున్సిపాలిటీలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యల విష యాన్ని వచ్చే సరికి టౌన్ప్లానింగ్ అధికారులు మిన్నకుండిపోతున్నారు. సదరు భవన యజమాని మిగిలిన పనులన్నీ చకచకాకానిచేస్తున్నాడు. ఈ వ్యవహారంలో 'చేతివాటం' గట్టిగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా యి. సామాన్యుడు అని అనుమతులు ఉన్న నిర్మాణం చెయ్యాలంటే అడుగ డుగునా సమస్యలు సృష్టిస్తరు, ఎవరైన నోటి మాటతో పిర్యాదు చేసిన క్షణా లలో కూల్చేస్తారు అధికారులు.నర్సంపేట మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణాన్ని చేస్తున్న బడాబాబుల పై ఎందుకు చర్యలు తీసుకోవడం జాప్యంలో ఉన్న ప్లానింగ్ ఏమిటో ఆ అధికారులే తెలియాలి.కొత్త నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేశాము ఇంకా వాళ్ళు ఎలా నిర్మాణాలు చేసిన మీము పట్టించు కోము అన్నా చందగా ఉంది నర్సంపేట టౌన్ ప్లాన్ అధికారుల పనితీరు. అనుమతులు ఉంటే స్థల హద్దు నుండి చుట్టూ 2.5 మీటర్లు ,అలాగే రోడ్డు ఉంటే రోడ్డు నుండి కూడా 3మీటర్లు వదిలి నిర్మాణము చేయ్యాలి అని నిబంధన చెప్పుతుంది. ఆ నిబంధన పాటించి నిర్మాణాలు జరుగుతున్నాయో లేదో చూసే సమయం మాత్రం అధికారులు లేకుండా పోయింది. అదే కోవలో నెక్కొండ రోడ్డు గ్రీన్ పార్క్ వెనకాల నిబంధనలు తుంగలో తొక్కి నిర్మాణము జరగుతున్న అధికారులకు మాత్రము కనిపించడం లేదు. నెక్కొండ రోడ్డు దగ్గరలో బహుళ అంతస్థుల నిర్మాణం, రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్ళే దారిలో ఉన్న బహుళ అంతస్థుల నిర్మాణానికి కూడా నిభందనలు లేవు అయిన అధికారులు చూసి చూసి చూడనట్టు వదిలేస్తారు. ఎవరైన ధైర్యం చేసి పిర్యాదులు చేస్తే అధికారులు వస్తారు చూస్తారు వెళుతారు.గట్టిగా అడుగుతే మొదటి నోటీసు 7 రోజులు,రెండవ నోటీసు 15 రోజులు ,మళ్ళీ ఫైనల్ నోటీసు అంటూ తాత్సారం చేస్తారు. ఇంతలో నిర్మాణం పూర్తి చేసి ఇంట్లోకి, వ్యాపార రంగలోకి ఏం చెక్క దిగేస్తారు. అప్పుడు అదే అధికారులు నిర్మాణం పూర్తి అయింది కూల్చడం కుదరదు పై అధికారులకు సమాచారం అందిస్తాము అంటూ చేతులు దులుపుకుంటారు.ఇంకా ఏముంది నిర్మాణం పూర్తి అయింది కదా ఇంటి నెంబర్ ఇస్తారు. నర్సంపేట పట్టణం లో నిత్యం జరగుతున్న తంతు.ఇక్కడ సామాన్యుడికి నిర్మాణం లో సమస్యలు,అడుగుతే సమస్యలు, అందనంగా వేరే కూడా ఉంటాయి.అదే బాబ్దబాబులకు ఎన్ని సమస్యలు వచ్చినా వారి నిర్మాణం కి అడ్డు రావు,వచ్చిన వాటిని చూసుకోవడానికి అధికారులు, నాయకులు ముందు ఉంటారు అని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు.






# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

హనుమకొండ, జనవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 26వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బీ, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేడుకల ప్రారంభం నుంచి మొదలుకొని వివిధ కార్యక్రమాలు ముగిసే వరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను తెలిపేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మాన కార్యక్రమం,






సభా ప్రాంగణంలో సరిపోను కుర్చీలను, తాగునీరు ఏర్పాటు చేయాలని, విద్యుత్ కు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. జనరేటర్ ను అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ శ్రీను, ఆర్డీవోలు రమేష్, నారాయణ, జిల్లా అధికారులు, తహసిల్దారులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి

# ప్రత్యేక ప్రణాళిక అమలు

**ప్రభుత్వం పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తాం**

**అధికారులు ప్రజలలో స్థిర స్థాయిగా నిలిచిపోవాలి**

**మంత్రి ధనసరి సీతక్క**



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 20 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ సంపత్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా క్యాంటీలను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలు అన్ని రంగాలలో ఎదగడానికి ప్రత్యేక చోరువ తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో భాగంగా కార్పొరేట్ కంపెనీల సహాయంతో 8 గ్రామాలను దత్తత తీసుకొని రెండున్నర కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జిల్లాలోని అన్ని గ్రామాలలో రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టి సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. జిల్లా ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణ పనులు ఐదు కోట్ల 11 లక్షల రూపాయలతో హైటెక్ తరహాలో నిర్మించడంతో పాటు ఏటూర్ నాగారంలో బస్ డిపో ఏర్పాటు కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నాణ్యతతొ పూర్తి చేయాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని యోనిస్కో గుర్తింపు పొందిన రామప్పతో పాటు లక్నవరం, సమ్మక్క సారలమ్మ జాతర, బొగత జలపాతం పర్యాటకులను ఆకట్టుకునే విధంగా దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని, ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు మంచి మనసుతో పనిచేస్తూ ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, డిపిఓ దేవరాజ్, ఏపీడి బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామ, వార్డ్ సభలను పటిష్ఠంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**

వరంగల్, జనవరి 20 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి నేటి (మంగళవారం) నుండి నిర్వహించే వార్డు, గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్డీవోలు, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గ్రామసభల సమర్థ నిర్వహణపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ వార్డు, గ్రామసభ ప్రారంభం కాగానే ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలపై గ్రామ ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు గ్రామపంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభ నిర్వహణలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామసభలో అర్హుల జాబితాను ప్రదర్శించాలని అన్నారు. వార్డు, గ్రామ సభ నిర్వహించే షెడ్యూల్ గురించి ముందస్తుగా టాం టామ్ చేయాలన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీఓ లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలను అరికట్టండి

**కంప్యూటర్లు, లాప్టాప్ లు మాయమయ్యాయి**

**జిల్లా విద్యాశాఖలో దుర్లభమైన దినాలు కొనసాగుతున్నాయి**

**ఉపాధ్యాయ సంఘాల పోరాటం కమిటీ ఆధ్వర్యంలో**

**మంత్రి సీతక్కకి వినతి పత్రం**



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 20 (మేజర్ న్యూస్): జిల్లా విద్యాశాఖ అస్తవ్యస్తంగా మారిందని అవినీతి పెరిగిపోతుందని కంప్యూటర్లు, ల్యాప్టాప్ లు మాయమవుతున్నాయని విద్యాశాఖలోని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కని కలిసి ములుగు జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వినతి పత్రం అందజేయడం జరిగింది ముఖ్యంగా ఏసీజీఈ, జిల్లా సైన్స్ అధికారిగా పనిచేస్తున్న అప్పని జయదేవ్ చేస్తున్న అవినీతి అక్రమాలపై మంత్రికి వివరించడం జరిగింది. ఉపాధ్యాయుల సర్దుబాటులో ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్ పరీక్షలలో మాస్ కాపీని ప్రోత్సహిస్తూ విద్యార్థుల నుండి వేలాది రూపాయలను అక్రమంగా వసూలు చేస్తూ పరీక్షల నిర్వహణ కొరకు ప్రభుత్వం విడుదల చేసిన కాంటింజెన్సీ నిధులను దుర్వినియోగం చేసిన విషయాన్ని మంత్రికి వివరించడం జరిగింది. అలాగే అనేక సంవత్సరాలుగా విద్యా బోధనను మరిచి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిప్యూటేషన్ పై పనిచేస్తూ పైరవీకారులుగా మారుతున్న ఉపాధ్యాయుల అక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. వీరందరిని పాఠశాల విధులకు పంపించి విద్యా శాఖను ప్రక్షాళన చేయాల్సిన తక్షణ కర్తవ్యాన్ని మంత్రి సీతక్కకు విన్నవించడం జరిగింది. అనేక అక్రమాలకు పాల్పడుతున్న జయదేవ్ ను తనకు కేటాయించిన రాఘవపట్నం పాఠశాలకు పంపించాల్సిన అవసరాన్ని తెలియజేయడం జరిగింది. ప్రశ్నించే ఉపాధ్యాయ సంఘాల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవర్తిస్తున్న తీరును మంత్రికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ప్రస్తావించడం జరిగింది. ఇటీవల కాలంలో 25 మంది ఉపాధ్యాయులను అక్రమంగా ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు ఇతర జిల్లాలకు డిప్యూటేషన్ పంపించిన విషయాన్ని తెలియజేస్తూ వీటిని రద్దుచేసి మారుమూల ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా విన్నవించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వచ్చిన జూనియర్ అసిస్టెంట్ దిలీప్ మ్యూచువల్ పై వెళుతున్న ఉపాధ్యాయుల నుండి డబ్బులు వసూలు చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్న తీరును మంత్రికి వివరించి అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా తెలపడం జరిగింది జిల్లా విద్యాశాఖలో కంప్యూటర్లు, ల్యాప్టాప్ లు మాయం కావడం పై సమగ్ర విచారణ జరిపి దోషులను చర్యలు తీసుకోవాల్సిన విషయాన్ని మంత్రికి ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు వివరించారు. నిబంధనల ప్రకారం భర్తీ చేయాల్సిన క్వాలిటీ కోఆర్డినేటర్ నియామకంపై జరుగుతున్న జాప్యమును తెలియజేసి సీనియార్టీ ప్రకారము నియామకం చేయవలసిన ఆవశ్యకతను మంత్రికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర జిల్లా నాయకులు చాప బాబు, వాసుదేవ రెడ్డి, గన్ రెడ్డి, ఆదిరెడ్డి, ఉప స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

# రైతుల ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యలే

**రైతులకిచ్చిన హమీలను వెంటనే నేరవేర్చాలి**

**బీఆర్ఎస్ శ్రేణుల నిరసన దీక్షలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య**



హనుమకొండ, జనవరి 20 సూర్య న్యూస్ :రాష్ట్రంలో రైతులు చేసుకుంటున్న ఆత్మహత్యలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న హత్యలేనని స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాయమాటాలు చెప్పి అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి కాలేదని ఇప్పటికి రైతులు బ్యాంకుల చుట్టు కాళ్లు' అరిగేలా తిరుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచిన కడియం శ్రీహరి దమ్ముంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధి కోసం పార్టీ మారలేదని, తన బిడ్డ భవిష్యత్ కోసమే పార్టీ మారాడని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చాడ సరిత, మండల ఇంచార్జీ భూపతిరాజు, మండల కోఆర్డినేటర్ సురేష్,మాజీ కూడా డైరక్టర్ ఆకుల కూమార్, నియోజకవర్గ కోఆర్డినేటర్ మనోజ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నర్సింగరావు, జానీ, వీరయ్య, మహేందర్, మాజి సర్పంచ్ బట్టు ప్రభాకర్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్ల కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 16వ డివిజన్ జాన్ పాక ప్రాంతంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సర్వే కోసం నియమించిన బృందంతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన వారు ఎవరు కూడా మిస్ కాకుండా





చూడాలని, రిమార్కులు సరిగా రాయాలని పేర్కొన్నారు. మిస్ అయిన వారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే వార్డు, గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే నిర్వహించాలని, రోజు ఒక వార్డు లో మాత్రమే వార్డు సభలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య:అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో చివరి రోజైన సోమవారం కొనసాగుతున్న కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డుల) సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు, వృత్తి పరంగా ఏం చేస్తారు, మీ-సేవాలో ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు, ఏమైనా





వ్యవసాయ భూములు ఉన్నాయా, సాగు చేస్తున్నారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియలో తప్పులకు అవకాశం ఇవ్వకుండా పూర్తిచేయాలని ఆదేశించారు. వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని, సభలకు అనువైన స్థలాన్ని గుర్తించి, బ్యానర్ లు, మౌలిక సదుపాయాల వంటి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రదర్శించే లబ్ధిదారుల ముసాయిదా జాబితాపై ప్రజలతో మమేకమై చర్చించి, వారి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

శాయంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక, శాయంపేటలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి సాగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సర్వే ఏ విధంగా జరుగుతుందని కలెక్టర్ అధికారులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ల పై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే అధికారులు రూపొందించిన జాబితాను ఈనెల 21వ తేదీ నుంచి జరగనున్న గ్రామసభలలో ఉంచి సభ నిర్ణయం ప్రకారం ఆమోదం తెలపాలన్నారు. లేఅవుట్ భూములు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, నాలా కింద ఉన్న భూములకు ఈ పథకం వర్తించదు కాబట్టి సాగులో ఉన్న భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు అయిన పొలం లేని పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉండి 20 రోజుల పాటు పనిచేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని ఉండాలని, ఒకవేళ దరఖాస్తు చేసుకోని వారైతే ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో కూడా నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని, వచ్చిన దరఖాస్తులను విచారించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా ఇప్పుడు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారిని గ్రామ సభ ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎవరు కూడా గడువు అయిపోతుందని ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. అనంతరం స్థానిక మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడారు. మంగళవారం నుండి ప్రారంభమయ్యే గ్రామసభల నిర్వహణ గురించి అధికారులతో చర్చించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తుల పై విచారణ ఎలా జరిగిందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అన్ని గ్రామ పంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం హెల్ప్ డెస్కును సంప్రదించి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసిల్దార్ సత్యనారాయణ, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# సమస్యల వెలికి తీతలో సారథులుగా నిలవాలి



### రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు రూరల్, జనవరి 20 (మేజర్ న్యూస్ సూర్య) : సమస్యలను వెలికి తీసేందుకు పాత్రికేయులు వారదులుగా నిలవాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లాల సూర్య బ్యూరో బచ్చు పురుషోత్తం, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్ ల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు పత్రికలు వారదులుగా నిలుస్తాయని, ఎన్నో సమస్యలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాల వల్ల పరిష్కారానికి నోచుకున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సూర్య విలేకరులు పెండ్యాల ప్రభాకర్, కొత్తగట్టు సంతోష్ కుమార్, చింతల సంపత్, మహమ్మద్ రఫీ, కొండ్రాతి గణేష్, చంద్రగిరి మురళీకృష్ణ, స్నేహకుమార్, నాగరాజు, పాల్గొన్నారు

# జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి



హనుమకొండ ప్రతినిధి, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థవంతం గా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు డాక్టర్ కె. నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా ట్రెజరరీ ఆఫీసర్ శ్రీనివాస్ కుమార్, డీఈవో వాసంతి, డిఐఈఓ గోపాల్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అన్వేష్, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, తహసిల్దార్లు బావ్ సింగ్, శ్రీపాల్ రెడ్డి, నాయబ్ తహసిల్దార్లు జన్ను శ్యాం కుమార్, విఠలేశ్వర్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలు అన్ని మారుమూల గ్రామాలను దత్తత తీసుకోవాలి

**సింక్రోని, ఓపెన్ టెక్స్ట్ సంస్థల సహాయ సహకారాలతో,**

**నిర్మాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు**

**సైకిళ్ళు పంపిణీ చేసిన మంత్రి సీతక్క**

**ఎల్బీనగర్ గ్రామంలో ఓపెన్ బోర్ వెల్ ప్రారంభం**

**ప్రతి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా**

**స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి**

గోవిందరావుపేట, జనవరి 20 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సింక్రోని, ఓపెన్ టెక్స్ట్ సంస్థల సహాయ, సహకారాలతో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ దనసరి సీతక్క విచ్చేసి విద్యార్థులకు 130 సైకిళ్ళు పంపిణీ చేశారు. ఎల్బీనగర్ గ్రామంలో బోర్ వెల్ ప్రారంభించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ సింక్రోని, ఓపెన్ టెక్స్ట్ సంస్థలను సహాయ సహకారాలను అలాగే నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ సేవలను కొనియాడారు. అలాగే ములుగు జిల్లా మారుమూల వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం అని, ఇట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గత కొన్ని నెలల నుండి స్వచ్ఛంద సంస్థలను పిలవడం జరిగిందని అందులో భాగంగా గత రెండు నెలల క్రితం వచ్చి మన ములుగు నియోజకవర్గంలో ఆరు గ్రామాలను దత్తత తీసుకుని, గ్రామాల్లో వెనుకబడిన ప్రజల సమస్యలను అవగాహన చేసుకుంటూ ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు, బస్ సౌకర్యం లేని పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయడానికి ఎనలేని కృషి చేసిన నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ యొక్క సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. అలాగే ములుగు జిల్లాలో కనీస బస్ సౌకర్యం లేని గ్రామాలు, ఆర్థికంగా, నాగరికతకు






దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలను పెద్ద వ్యాపార వేత్తలు, సినీ ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు అందరూ కూడా దత్తత తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ములుగు జిల్లాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందని గ్రహించిన ప్రతి నెలకోసారి హైదరాబాద్ నందు గల ప్రైవేట్ కంపెనీలతో ఏజెన్సీ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, అలాగే సరైన అవగాహన లేక వైద్యం అందుబాటులో లేని గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికీ అయిన అభివృద్ధి చెందిన ప్రముఖులు అందరూ మా ములుగు నియోజకవర్గంలోని వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మయూర్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ సమగ్ర మాస్టర్ ప్లాన్ కోసం

# డ్రోన్ సర్వే ప్రారంభం








## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య: జనగామకు కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనుండగా, ఇందుకు సంబంధించిన డ్రోన్ ఏరియల్ సర్వే కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ₹జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో భాగంగా నూతన మాస్టర్ ప్లాన్ల తయారీ కోసం జనగామ మున్సిపాలిటీని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కోసం డ్రోన్ ఏరియల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పట్టణానికి సంబంధించిన సమగ్ర మాస్టర్ ప్లాన్ను రూపొందించేందుకు గాను డ్రోన్ కెమెరాలతో పాటు అధునాతన సాంకేతికతతో వివిధ విభాగాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుందని తెలిపారు.

స్పష్టమైన దృశ్యమాధ్యమ డాక్యుమెంటేషన్ తో బేస్ మ్యాప్లను రూపొందించవచ్చని, ఈ ఖచ్చితమైన మ్యాపింగ్ తో భవనాలు, రోడ్లు, నీటి వనరులు, ఉద్యాన వనాలు, మురుగు కాలువల వ్యవస్థలను కనుగొనడంలో సమగ్ర ప్రణాళిక ద్వారా నిర్వహణ, అభివృద్ధిని సులభతరం చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జమున,కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పల్లె యువత వినూత్న ఆలోచన




నర్సంపేట,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):ఇటికాలపల్లి యువత సోషల్ మీడియాలో వినూత్న ఆలోచనకు తెర తీసింది. తమ గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన వారే రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేయాలని, వారికి పూర్తి మద్దతు ఉంటుందని అనే సందేశం గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో చకర్లు కొడుతుంది.గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలతో సర్పంచ్ పోటిలో ఉన్న నేతలకు సరికొత్త ఆలోచనలను ప్రకటించారు యువత. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సోషల్ మీడియా, ముఖ్యంగా వాట్సాప్ వేదికగా వినూత్న ఆలోచనలు పంచుకోవాలని యువత ఆలోచనలు ప్రజలు ప్రోత్సహిస్తున్నారు.ఈ మేరకు సర్పంచ్ పోటీలో ఉన్న వారు, గ్రామ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉండి,వాట్సాప్ ద్వారా యువతా సూచనలను, ఆలోచనలను అమలు చేసిన వారికి సర్పంచ్ పదవి కట్టబెట్టే ప్రతిపాదనను ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు ఇటుకాలపల్లి యువత.ఈ కొత్త ఆలోచన ద్వారా గ్రామ అభివృద్ధికి యువత అనుసరించే సృజనాత్మక మార్గాలను నియోజకవర్గ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా ఉందని ఆ గ్రామ యువతను అందరూ అభినందిస్తున్నారు .

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, సామగ్రి అందజేత



హసన్పర్తి, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ ముచ్చర్ల లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు శ్రీసాయి స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యం లో సంస్థ వ్యవస్థాపకుడు పూర్వ విద్యార్థి గ్రామస్తుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు, కంపాక్స్ లు, పెన్సిల్లు అందజేశారు . అనంతరం సంస్థ అద్యక్షుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి పాఠశాల కు గ్రామానికి మంచి పేరు తేవాలని 10 /10 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి 1000 రూపాయలు నగతు బహుమతి ఇస్తామని అలాగే ప్రతి సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు సంస్థ వారి ఆద్వర్యం లో పరీక్ష ప్యాడ్లు, సామగ్రిని అందజేస్తమని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రంగానాద్, సంస్థ సభ్యులు స్థానికులు, పూర్వ విద్యార్థులు పులేంట్ల శ్రీధర్, చిర్ర రాజేష్, చిర్ర శ్రవణ్, మట్టెడ అనిల్, మట్టెడ కరుణాకర్, మట్టేడ తేలుకుంట్ల సతీష్, శ్యామ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పెండ్యాల గ్రామం రాజకీయచైతన్యం కలిగిన గ్రామం







### నియోజకవర్గ అభివృద్ధికై 750కోట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ జనవరి 20 (మేజర్ న్యూస్)రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుగా ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 750 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.
ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామం లోసోమవారం 1కోటి 75లక్షలతో నిర్మనిచనున్న సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే 20లక్షల రూపాయలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవనాన్ని కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పెద్దపెండ్యాల గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యతతో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పెద్దపెండ్యాల గ్రామానికి 15ఏళ్ల క్రితం నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన బీటి రోడ్లే నేటికి ఉన్నాయని గత ప్రభుత్వం, పాలకులు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన మీ అందరి ఋణం తీర్చుకునే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని దానికి మీ అందరి సహాయ సహకారాలు అవసరమని కోరారు. ఇప్పటికే పెద్దపెండ్యాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు, త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. జనవరి 26నుండి సంక్షేమ పథకాల జాతర మొదలవనుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించనున్నట్లు వెల్లడించారు. గత 10ఏళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదు, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరి, మాజీ సర్పంచ్ నాగరాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



హనుమకొండ, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య, రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏడాది నుండి పెండింగ్ లో ఉన్న గీతా కార్మికుల ఎక్స్గ్రేషియాలు వెంటనే చెల్లించాలని, సేఫ్టీ మోకులకు బడ్జెట్ కెటాయించి తక్షణమే అందరికి అందించాలని, 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి కేటాయించాలని, గీతాకార్మిలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బుర్ర సుధాకర్ గౌడ్, వల్లాల గంగాధర్ గౌడ్ బత్తిని నాగరాజుగౌడ్, నరసయ్య గౌడ్, మెరుగు వీరస్వామి, జరగాని లక్ష్మీనారాయణ, మడ్డి రాజారాం, బత్తిని శ్రీనివాస్, గట్టు కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలతో ప్రభుత్వం చర్చించలేదు



మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

నర్సంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై వార్డు, గ్రామ సభలలో ప్రభుత్వాన్ని నిలదీయండి అని కార్యకర్తలకు సూచన చేశారు.అంతే కాకుండా మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రజల అభిప్రాయంతో కాకుండా ఏకపక్షంగా గెజిట్ విడుదల చేసి బలవంతంగా గ్రామాలను విలినం చేశారు విలీన గ్రామాల అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలతో చర్చిస్తే బాగుండేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపులుగా విడిపోయి ప్రజలను ముఖ్యంగా సామాన్యులను వేధిస్తున్నారు,ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నది వారే కాపాడుతామంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నది వారే 400 రోజులు గడిచిన నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఎందుకో రాలేదో చెప్పాలి కాంగ్రెస్ ఎంఎల్ఏ.నిరుపేదలకు అసలైన అర్హులకే పథకాలు అందించాలి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామిలపైనా నిరసన కార్యక్రమాలు దశలవారీగా చేపెట్టే విధంగా తయారు గా ఉండాలి అని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.నర్సంపేట మున్సిపాలిటీలో మనం తెచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నవి రేపు ఆ పనులే మనల్ని గెలిపిస్తాయి అని ధీమ వ్యక్తం చేశారు. గెలిచిన ఎమ్మెల్యే ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రి వద్ద నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి గురించి కానీ మున్సిపాలిటీ అభివృద్ధి గురించి కానీ మాట్లాడలేదు.సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం నిధులను రద్దుచేసి పనులను మారుస్తున్నారు.సంవత్సర కాలం గడిచింది..మీ పనితీరు ఏంటోతెలిసిపోయింది ప్రజలకు అని అన్నారు.నిరుపేద ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా 7 కోట్లు పెట్టీ ఏసీ ఫంక్షన్ హాల్ కడితే దాని ముఖం కూడా చూడాలేదు దాని మీద ఎప్పుడు సమీక్ష కూడా నిర్వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు.నేను శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధి మీద దూరదృష్టి పెట్టి ఒక గొప్ప విజన్ తో పనిచేసేనా,ఏ పార్టీ వారైనా క్యాంప్ ఆఫీస్ మెట్లు ఎక్కిన పార్టీలు అనే భేదం లేకుండా నాకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేసిన.మీరు గ్రామ ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా 9 గ్రామాలు విలీనం చేస్తూ గెజిట్ విడుదలు చేయడం ద్వారా ఈరోజు గ్రామ ప్రజలు ఉపాధి హామీ పథకం కోల్పోతారు తద్వారా వ్యవసాయరంగం %ంు% కూలి పనులు చేసుకు నేవారు తీవ్రగా నష్టం పోయే అవకాశం ఉంది.మీరు ఇప్పటికైనా విలీన గ్రామల ప్రజలతో మాట్లాడి వారికి ఆర్థిక అభివృదికి భరోసా కల్పించండి అని డిమాండ్ చేశారు మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యూత్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, మహిళ కమిటీ బాధ్యులు, పట్టణ కమిటీ బాధ్యులు, విలీన గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్



నర్సంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం నెక్కొండ రోడ్డు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 702 లోని పెద్ద కాలువ వెంబడి దళితుల ఐదు గుంటల భూమిని ఆక్రమించి ఆస్థలంలో అక్రమ భవన నిర్మాణం , అదే సర్వే నెంబర్ 702 లో పెద్ద కాలువ కింద 20 గుంటల భూమి,మరియు వ్యవసాయ మార్కెట్ వెనక అసైన్డ్ భూమి 5 ఎకరాల మిట్ట కాలువ స్థలాన్ని ఆక్రమించుకొని కబ్జా చేసిన రాయిడి రవీందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నర్సంపేట ఆర్డిఓ,ఎమ్మార్వో నర్సంపేట ను కలిసి వినతి పత్రం అందించిన నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాల చేసుకొని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు అని బి ఆర్ ఎస్ నాయకులను హెచ్చరించారు.

# శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది



## -ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 20, మేజర్ న్యూస్(సూర్య):శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం నెహ్రు యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో 18 మరియు 20వ తేదీలలో మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాద్ క్రీడ ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ గెలుపొందిన యువతకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన దైనందిక జీవితంలో ఆటలాడడం అలవర్చుకోవాలని అప్పుడు మాత్రమే శారీరకంగా దృఢంగా వ్యక్తులు తయారవుతారని శారీరక శ్రమ చేయకుంటే ఆరోగ్యం అనేక అనారోగ్యాలకు దారి తీయడానికి అవకాశం ఉంటుందని కావున ప్రతి దైనందిన జీవితంలో కొన్ని గంటలు ఆటలకు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర మరియు చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు అచ్చ సుజిత్,



కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరం



హసన్ పర్తి, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య). లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో సోమవారం హసన్ పర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు, పరీక్షా ప్యాడ్స్ అందించడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు ఇనుముల కృపాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సర్వీస్ కో – ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతగానో అవసరమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు విద్యను అందిస్తున్నారని, విద్యార్థులకు సహాయకారిగా ఉండడానికి ఇంగ్లీష్ డిక్షనరీలు అందించామన్నారు. అదేవిధంగా గ్రామర్ పుస్తకాలను కూడా అందించామని రేపు రాబోయే పరీక్షలకు పరీక్ష రాయడానికి ప్యాడ్స్ కూడా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి డాక్టర్ శేఖర్, తోట సంపత్ ప్రభుత్వ పాఠశాల బాలికల, బాలుర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో తెలుగుదేశం పునర్వైభవం ఖాయం

## జిల్లాలో మొదలైన తెలుగుదేశం సభ్యత్వాలు

## ఉత్సాహంగా ముందుకు వస్తున్న అభిమానులు

## మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్



వరంగల్ ప్రతినిధి జనవరి20 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లాలో తెలుగుదేశం పార్టీ కి రాబోయే రోజుల్లో జిల్లాలో తెలుగుదేశం పునర్వైభవం ఖాయం రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ మాజి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు.సోమవారంవరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 22వ డివిజన్ లో చిలువేరు రవిందర్ అధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు.ఈ సభ్యత్వ కార్యక్రమం లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వాలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రవిందర్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన పనులను,ఎన్ టి రామారావు చేసిన పాలనను గుర్తు చేసుకుని పార్టీ అభిమానులు, ప్రజలు ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలను తీసుకువచ్చి మహిళలను ఆర్థిక పరంగా,చిన్న వ్యాపారస్తులు గా తయారు చేసిన ఘనత,మహిళలను అన్ని రంగాల్లో చైతన్య పరిచిన తెలుగుదేశం పార్టీ పాలన ను గుర్తు చేశారు.అలాగే దీపం పథకం కింద గ్యాస్ అందించిన అందించిన వారు చంద్రబాబు నాయుడు అని మహిళలు గుర్తుచేశారు. చదువుకున్న యువత కోసం ఐటీ రంగాన్ని హైదరాబాదు కు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పాలనలో అని అన్నారు.ప్రజలు,యువత,పార్టీ అభిమానుల్లో తెలుగుదేశం అభిమానులు ఉన్నారని,మళ్లీ ఈ సభ్యత్వాల నమోదుతో తిరిగి తెలుగుదేశం పాలన రావడం పూర్వవైభవం తో మళ్లీ చంద్రబాబు నాయుడు పరిపాలన సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు శిర బోయిన రాజు, మహిళలు యువత అభిమానులు తదితరులు

# బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్పర్తి, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం బృందావన్ కాలనీ కి చెందిన పాలకుర్తి భాగ్యలక్ష్మి ఇంటి పైన బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్లు తగిలి గత సంవత్సరం మార్చిలో మరణించింది. సోమవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ తరుపున పాలకుర్తి భాగ్యలక్ష్మి భర్త మల్లయ్య కు ఎక్స్‌గ్రేషియా 5 లక్షల రూపాయల చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.డి కే.రాజు, లైన్ ఇన్స్పెక్టర్ మొగిలయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద తప్పించిన మానుకోట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొమ్మాలు నాయక్ ను సన్మానించిన చంద్రు గూడెం మహిళలు, పెద్దలు



గూడూరు జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): గత కొన్ని రోజులుగా గూడూరు మండలంలో పలు గ్రామాల్లో, మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడం ద్వారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొని ఇండ్లలోని సమానులను ధ్వంసం చేస్తూ రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్న కోతుల సమస్యను గూడూరు మండల కేంద్రానికి చెందిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ దగ్గరికి తీసుకెళ్లగా ఆయన చొరవ చూపించి కోతులను సొంత ఖర్చుతో పట్టించి సుదూర అడవి ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా సోమవారం చంద్రు గూడెం మహిళలు పెద్దలు పెద్ద ఎత్తున శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్ మండల సీనియర్ నాయకులు రాస మల్ల రాములు. చంద్రు గూడెం లోని మహిళలు పెద్దమనుషులు గడ్డం నరసయ్య. గడ్డం రాదా. అంబటి సంపత్. గార్లపాటి నరసయ్య. చిన్న పోయిన ఉప్పలయ్య. గడిల యాదగిరి. గార్లపాటి విజయ్. గడిల నరేష్. ఊట్ల సంపత్. గార్లపాటి విజయ్. గార్లపాటి యాకయ్య. అంబటి చంద్రమౌళి. నల్ల తీగల భాస్కర్. సిద్దేశిని కరుణాకర్. ముదురుకోళ్ల ప్రభాకర్. సొప్పరి బాచి. నువ్వు నాతో వీరన్న. మంతెన బాచి. నెలతీగల భాస్కర్. నల్ల తీగల. అంబటి వజ్రమ్మ. అంబటి ఉపేంద్ర. సిద్దేశిని ఉషారాణి. అంబటి స్వాతి. అంబటి స్రవంతి. అంబటి కల్పన. ధోని లక్ష్మమ్మ. మహిళలు కుల పెద్దలు మండల కాంగ్రెస్ నాయకులు పంజరబోయిన శ్రీను కాంత చారి క్రింద కళ్యాణ్ బెజ్జం మధుకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుక్క గూడ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం కంబాల రాములు ను అవమానించిన మతోన్మాదులను వెంటనే అరెస్టు చేయాలి



## ఎస్ టి ఎస్ సి ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య

గూడూరు జనవరి 20 మేజర్ న్యూస్(సూర్య ): తుక్కగూడ జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ కంబాల రాములు ను అవమానించిన మతోన్మాదులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఎస్ టి ఎస్ సి ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య అన్నారు, సోమవారం రోజున మండలంలోని ఎస్టీ ఎస్సీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పార్నందిరామయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్క గూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాల రాములును మతోన్మాదులు అవమానించిన సంఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న మతోన్మాదులపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం విడ్డూరం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు మేడ జగ్గయ్య, రఘు,మోకాళ్ళ వెంకన్న, చుంచ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు. మండలం తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కంబాల రాములు అవమానించిన మతన్మాదులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది నెల రోజులు గడుస్తున్న మతోన్మాదులపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం విడ్డూరం అని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఉపాధ్యాయులు మేడ జగ్గయ్య రఘు మోకాళ్ళ వెంకన్న చుంచ బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా నమోదవుతున్న బోగస్ ఓట్లను తొలగించాలి.



## టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీదురు వెంకన్న

గూడూరు జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో నూతనంగా నమోదు అవుతున్న బోగస్ ఓట్లను తొలగించాలని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిదురు వెంకన్న అన్నారు సోమవారం రోజున టిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ఏ ఎస్ ఓ గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా చీదురు వెంకన్న మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు పక్క గ్రామాల వారికి స్థానికంగా ఉండకుండానే బోగస్ ఓట్లను నమోదు చేయిస్తున్నారని స్థానికంగా 6 నెలలు నివాసం ఉండి దరఖాస్తు ఫారంలో అద్దె ఇంట్లో ఉంటే ఇంటి నెంబర్. సొంత ఇల్లు ఉంటే ఇంటి నెంబర్ వెయ్యాలని అలా కాకుండా నే ఓటర్ నమోదు చేసుకుంటున్నారని అప్లై చేసుకునే వ్యక్తి ఆరు నెలలు స్థానికంగా నివాసం ఉంటున్నారా లేదా అని విచారణ జరిపి అప్రూవ్ చేయవలసిన బిఎల్ఓ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ వచ్చిన అప్లికేషన్లను విచారణ జరపకుండానే అప్రూవల్ చేస్తున్నారని. స్థానికంగా ఆరు నెలల నివాసం ఉండకుండా ఓటర్ నమోదు చేసుకుంటున్నారని బోగస్ ఓట్లను గుర్తించి అట్టి బోగస్ ఓట్లను తొలగించాలని ఆయన తాసిల్దార్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో. మండల మాజి కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాషా సీనియర్ నాయకులు సంపంగి రాములు సొసైటీ డైరెక్టర్ఎడ్ల రమేష్ మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్. మండల నాయకులు మాలోత్ రాజారాం. బత్తుల యాదగిరి దోమ వెంకన్న వాంకుడోత్ వెంకన్నపాల్గొన్నారు.

# పెద్ద పెండ్యాల సిసి రోడ్ కి 1.75 కోట్లు కుడా నిధులు మంజూరు



### శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కడియం, కుడా చైర్మన్ ఇనగాల



హన్మకొండ ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్ సూర్యధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో పాత బస్ స్టాండ్ నుండి రెడ్డిపల్లి చర్చి వయా గ్రామ పంచాయతీ వరకు సింగిల్ లేన్ రోడ్డు ను డబుల్ రొడ్డుగా మార్చడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) 1.43 కిలో మీటర్ల మేర రూ. 1.75 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా సోమవారం స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంబించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్లను అభివృద్ధి చేయడం, సక్రమంగా నిర్వహించడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు అయ్యాయని, గ్రామాల్లో 1323.86 కిలో మీటర్ల మేర కొత్త రోడ్ల నిర్మాణ పనుల కోసం రూ.1377.66 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ క్రమంలోనే కుడా ద్వారా రోడ్ల అభివృద్ధికి రూ. 1.75 కోట్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా తెలియచేశారు. ప్రజల అవసరాన్ని బట్టి మరిన్ని రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి తోట స్రవంతి, మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు, సంఘం సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



శాయంపేట, జనవరి 20, ( సూర్య న్యూస్ ) : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన అడిదెల బుచ్చిరెడ్డి కి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో రూ,, 92 వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏరుకొండ శంకర్ బుచ్చి రెడ్డికి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు వరమని అన్నారు. నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండా ప్రవీణ్, అలువాల భాస్కర్, కళ్లెపు వంశీ పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె హెచ్143 వరంగల్ కమిటీ ఎన్నిక



వరంగల్ ప్రతినిధి జనవరి20 మేజర్ న్యూస్ (సూర్య)టియుడబ్ల్యూజే -హెచ్143 వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సమావేశం నిర్వహించారు. హరిత కాకతీయ హెూటల్లో నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర యూనియన్ నాయకులు, ఎన్నికల అధికారి యోగేందర్,బి ఆర్ లెనిన్, సిహెచ్ సుధాకర్ ,తడక రాజ్ ,నారాయణ మెండు రవీందర్ లు వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. వరంగల్ జిల్లా అధ్యక్షులుగా మిట్ట నవనీత్ గౌడ్,ఉపాధ్యక్షులు గా పెండెం విజయ్ సాక్షి టీవీ,వేణు ఏబీఎన్ నర్సంపేట్,విద్యాసాగర్ ఎన్ టివి నర్సంపేట,కిరణ్ కుమార్ టివి5 వర్ధన్నపేట,జనరల్ సెక్రటరీ నీలం శివ టి న్యూస్,జాయింట్ సెక్రటరీ అనిల్ మహా టీవీ,కొయ్యడ సనత్ ఎన్ ఎస్ అర్ టివి నర్సంపేట్,ప్రభాకర్ 6టివి కోశాధికారి గా బైరి శ్రీనివాస్ టివి9 వర్ధన్నపేట,ఈసి మెంబెర్స్ సంతోష్ బిగ్ టివి,రాజేష్ వి3,చందు మా తెలంగాణ టివి,కృష్ణ పబ్లిక్ టీవీ,యుగేందర్ కె టైమ్స్, రాగం నరేందర్ న్యూస్ నౌ,గోపగాని శోభన్ ఎఎన్ఎన్ లను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ బాధ్యతలను కల్పించిన ఎన్నికల కమిటీ నాయకులకు రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనగామ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం






తరిగొప్పుల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా నుండి హైదరాబాద్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన చింతల రవీంద్రనాథ్ నీ జనగామ జిల్లా అఖిల భారత యాదవ్ మహాసభ అధ్యక్షులు బనుక సిద్ది రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలని రాజకీయంగా కూడా ఎదగాలని గొర్రెల పెంపకంలో కూడా మంచి లాభాలు అర్జించాలని యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్దిరాజు యాదవ్ మాట్లాడుతూ జనగామ జనాభాలో అత్యధిక జనాభా మన యాదవ కులస్తుల ఉన్నామని యాదవుల అభ్యున్నతికి ఎప్పటికీ మేము పాటుపడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రతి మండలానికి కూడా కమిటీలు వేసామని యాదవులకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి పోరాడుతున్నామని యాదవుల అభ్యున్నతికి ఎప్పుడు అఖిలభారత యాదవ మహాసభ తోడై నిలుస్తాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా సమన్వయకర్త సాదం రాజన్న యాదవ్, ఉమ్మడి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బనక సంపత్ యాదవ్,జిల్లా యాదవ సంఘం నాయకులతోపాటు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి బూస రమేష్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ కమిటీ ముఖ్య నాయకులు బొంగు ఐలయ్య యాదవ్ ,పేరబోయిన కుమార్ యాదవ్, వర్రె శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు పురమాని రజాక్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ తరిగొప్పుల మండల అధ్యక్షులు భూస యాదగిరి యాదవ్ అఖిల భారత యాదవ జిల్లా నాయకులు గొలుసుల రాజు యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు కొండా ఐలయ్య యాదవ్,రాజు యాదవ్, మంద రాజు , బనుక ప్రభాకర్ యాదవ్,అనిల్ యాదవ్, దండెబోయిన కుమార్ యాదవ్, దడిగే రవి యాదవ్, తోగరు పృథ్వీ రాజ్ యాదవ్,మరబోయిన ప్రకాష్ యాదవ్, జిల్లేల శేఖర్ యాదవ్, మేడుదుల రాజు మైలుగోని సంపత్ యాదవ్ యాదవ్,శ్రీను,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేయలేదని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



మొగుళ్ళపల్లి జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేయట్లేదని మనస్థాపానికి గురై ఒక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని మొ ట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మొగుళ్ల పల్లి ఎస్సై కథనం ప్రకారం మొట్లపల్లి గ్రామానికి చెందిన సంఘ భరత్ కుమార్ అనే యువకుడు గత కొంతకాలంగా ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నానని, తనతోనే పెళ్లి చేయాలని పలుమార్లు తండ్రికి చెప్పడంతో, అమ్మ సంవత్సరికం కాగానే మాట్లాడదామని బుచ్చగించడంతో , అది జీర్ణించుకోలేని ఆ యువకుడు గత మూడు రోజుల నుండి ఇల్లు ధ్వంసం చేస్తూ ఆదివారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాగా చికిత్స నిమిత్తం ఎంజీఎం తరలించాగా, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడని తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి శవ పంచానమా నిర్వహించినట్లు ఎస్సై బి అశోక్ తెలిపారు .

## ప్రభుత్వ బాలుర పాఠశాలకు కుర్చీలను బహుకరించిన పూర్వ విద్యార్థులు



శాయంపేట, జనవరి 20, ( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1973- 74 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు 8 కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వనం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం తాము చదివిన పాఠశాలను మర్చిపోకుండా గుర్తుంచుకొని పాఠశాలలో మౌలిక సదుపాయాలు అవసరం గా గుర్తించి సహాయం చేయడం చాలా గొప్ప విషయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యంగల బిక్షపతి, బొల్లోజు కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన టీఎన్జీవో నాయకులు



హనుమకొండ ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య:హన్మకొండ జిల్లాకు విచ్చేసిన ఎమ్ ఎల్ సి తీన్మార్ మల్లన్నను రాంనగర్ లో టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.

ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రామునయక్ , లక్ష్మీ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ ఖన్నా,రాజీవ్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రకారము ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయాలి



కాజీపేట జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని బాపూజీ నగర్ లో గల తేజు మై మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాద కృష్ణ మరియు ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ ను నిషేధించాలని కోరుతూ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి తేజోమయ మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాద కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయాలని పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించిన తర్వాత కులకర్ర కరణ ప్రక్రియ పూర్తిగా జరిగిన తర్వాతే ఆమోదం చేయాలని అన్నారు. 2025 జనవరి 22వ తేదీన హనుమకొండకు సుప్రీంకోర్టు న్యాయవాది నితిన్ మెశ్రామ్ ఎస్సీ వర్గీకరణ విషయమై మాల కులస్తుల కులస్తులు హైకోర్టులో వేసిన కేసులో వాదనలు వినిపించుటకు వారు హనుమకొండకు వస్తున్న తరుణంలో మాలకులస్తులు పెద్ద ఎత్తున ఏకమై కలిసి వినతి పత్రం అందజేయాల్సి ఉంటుందని, దీని ద్వారా ఎస్సీ వర్గీకరణ కార్యచరణ రూపుదాల్సిస్తుందని మాలలకు ఏమాత్రం అన్యాయం జరిగినా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో తేజమై మాల కుల సంక్షేమ సంఘం కోశాధికారి అప్పుల గోవర్ధన్, మాల కుల సంక్షేమం సంఘం నాయకులు సిహెచ్ కోమ్మాలు, కాందరి రాజమౌళి, భద్రయ్య, రాజేశ్వరరావు, కుమార్, జానపట్ల యాదగిరి, బొట్టు రాజు, దాసరి రాజేశ్వరి, ప్రవీణ్, కార్తీక్, పరశురాం, బొబ్బిలి రాజేందర్, మహేందర్, తిరుపతి, శ్రీకాంత్, కుమారస్వామి, కేశవులు కాలేశ్వరపు నరసయ్య, కంకణాల నరేందర్, జగన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ వరంగల్ వారి ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్న జయరాజు







కాజిపేట జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి జయరాజు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి నెల తన సొంత డబ్బులతో ఒక నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఇస్తుంటారు. అలాగే ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషంట్లకి పలుసార్లు రక్తదానాలు చేయడం లాంటివి చేస్తుంటారు. ఇలా రకరకాలుగా తనకు సమాజానికి సేవలందిస్తున్న జయరాజుకి వరంగల్ రోటరీ క్లబ్ వారు నిర్వహించిన ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డ్స్ సెరిమెని లో మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ జి జయరాజ్ ను ఎన్నుకొని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు ఆపదలో ఉన్న వారికి తన రక్తాన్ని దానం చేసి బీద కుటుంబాలలో వెలుగులు నింపిన నింపినందుకు, పేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడా సరుకులను ప్రతి నెల ఇస్తున్నందుకు, పర్యావరణ పరిరక్షణకై సైకిల్ తొక్కుతూ ప్రజలకు అవగాహన కల్పించినందుకు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించినందుకు, తన అవయవాలను సైతం ఐ బ్యాంకుకు డొనేట్ చేయడం, తన భౌతిక దేహాన్ని కూడా కాకతీయ మెడికల్ కాలేజీకి అందిస్తానని అనడం లాంటి పనులను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసినట్లు రోటరీ క్లబ్ వారు తెలియజేశారు. తన సేవలను గుర్తించి తనకు అవార్డును ప్రధానం చేయడం చాలా సంతోషంగా ఉందని. ఇలాంటి, అవార్డులు అందుకోవడం వలన పేద ప్రజలకు ఇంకా ఏదో చేయాలన్న ఆలోచన జరుగుతుందని హెడ్ కానిస్టేబుల్ జి జయరాజ్ అన్నారు.

# లక్ష డప్పులు సన్నాహక సభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు




## సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

### ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్

వరంగల్ ప్రతినిధి జనవరి20 మేజర్ న్యూస్ (సూర్య)మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనదని వెంటనే సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎర్ర విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు- లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సోమవారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన సన్నాహక ర్యాలీలో ఖిలా వరంగల్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఎర్ర విజయ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం వారు గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, వర్గీకరణతోనే మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని కోరారు.ఈ కార్యక్రమంలో కలకోట్ల కుమారస్వామి (ఆర్ట్) కలకోట్ల అనంత్ ,సింగారపు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు పట్టాలిచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలి
## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి
## సిపిఐ నాయకుల వినతి



హనుమకొండ ప్రతినిధి జనవరి 20 మేజర్ న్యూస్ సూర్య:హనుమకొండ జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా కాజీపేట, న్యూ శాంపేట వివిధ డివిజన్లోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇండ్ల స్థలాల పట్టాలు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్స్ అమలు చేయాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ సిపిఐ పార్టీ ఇచ్చిన వినతి పత్రంలో సమస్యలన్నీ పరిశీలించి తప్పనిసరిగా సాధ్యమంతవరకు పరిష్కారం చేసెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా సమితి కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దేల ఎలేష్, జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి , మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల కు వేతనాలు పెంచాలి
## బికేఎంయూ జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి
## డిమాండ్




హనుమకొండ ప్రతినిధి, జనవరి 20, మేజర్ న్యూస్ సూర్య:మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ద్రవయోల్బణాన్ని దృష్టిలో పెట్టుకొని దినసరి వేతనాన్ని పెంచాలని, పార్లమెంటు స్థాయి సంఘం 2024 డిసెంబర్ లో కేంద్ర ప్రభుత్వానికి చేసిన సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రమేష్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మోతె లింగారెడ్డి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా గ్రామీణ పేదలు చేసిన పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం 2005వ సంవత్సరంలో తీసుకొచ్చిన చారిత్రకాత్మక చట్టం ఫలితంగా గ్రామీణ పేదల జీవితాల్లో చెప్పుకోదగిన మార్పులు వచ్చాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తున్నదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు. దిన కూలి రూ. 600కు తగ్గకుండా ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని, పని చేసేందుకు పనిముట్లు ఇవ్వాలని, కొలతలతో నిమిత్తం లేకుండా దిన కూలి ఇవ్వాలని, వారం రోజుల కొకసారి వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లాలో ఉన్న ఉపాధి హామీ పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మునిగాల బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరు వెంకటరాజం, ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, నాయకులు గొల్ల మహేందర్, మునిగాల స్వామి, బొట్ల బిక్షపతి, గోకల రాజయ్య, మునిగాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలపై దిశా నిర్దేశం





## పలు సూచనలు చేసిన అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్

భీమదేవరపల్లి, జనవరి 20(మేజర్ న్యూస్ సూర్య):రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల ఏర్పాట్లపై భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ప్రత్యేక అధికారి, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలకు మండల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని, గతంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల మాదిరిగానే నేటి నుంచి చేపట్టే గ్రామసభలను నిర్వహించాలన్నారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. నేడు భీమదేవరపల్లి, బొల్లోనిపల్లి, గాంధీనగర్, కొప్పూర్, కొత్తకొండ, రాంనగర్, రసూల్ పల్లి, 22 న చంటయ్యపల్లి, ధర్మారం, గట్లనర్సింగాపూర్, కొత్తపల్లి, మాణిక్యాపూర్, ముల్కనూర్, రంగయ్యపల్లి, 23 న మల్లారం, ముస్తఫాపూర్, ముత్తారం, వంగర, రత్నగిరి, వీర్లగడ్డ తండా, విశ్వనాథ కాలనీ, 24 న ఎర్రబెల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామసభల నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారిని పద్మ, ఎంఈఓ సునీత రాణి, సిడిపిఓ స్వరూప, ఎం పీ ఓ నాగరాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మద్యం దుకాణాలు




శాయంపేట, జనవరి 20, ( సూర్య న్యూస్) : ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా చట్టాలకు వ్యతిరేకంగా నడుస్తున్న మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ, కొప్పుల గ్రామంలోని శ్రీ సాయి వైన్స్ మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్ , మంద శ్రీకాంత్ హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా శ్రీ లక్ష్మీనరసింహ, శ్రీ సాయి వైన్స్ లను పబ్లిక్ ప్లేస్ లలో నడుపుతున్నారని, రోడ్డును ఆనుకొని మద్యం దుకాణాలు ఉండడం వలన మందుబాబులు నడిరోడ్డు పై వాహనాలు నిలిపి మద్యం సేవిస్తూ రహదారి వెంట నడిచే విద్యార్థులను, వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇట్టి మద్యం దుకాణాలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, నిబంధనలు పాటించకుండా మండలంలోని అన్ని గ్రామాలకు ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తూ ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీంతో గ్రామాలలోని యువత, విద్యార్థులు తాగుడుకు అలవాటు పడి తప్పుడు మార్గంలో వెళ్లే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా మద్య దుకాణాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి రెడ్డి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పద్మశాలి మహిళా డివిజన్ క్యాలెండర్ ఆవిష్కరణ



శాయంపేట, జనవరి 20, ( సూర్య న్యూస్ ) : అఖిల భారత పద్మశాలి మహిళా డివిజన్ క్యాలెండర్ ను ఆదివారం హైదరాబాదులోని నారాయణగూడ పద్మశాలి భవనం రాజమహల్ లో అధ్యక్షురాలు వనం దుష్యంతల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలి మహిళలు ప్రతి కార్యక్రమంలో ముందుండి తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు భాసని పద్మ సూర్యప్రకాష్, కోశాధికారి విశ్వ రేఖ, పద్మశాలి ఆల్ ఇండియా అధ్యక్షులు కందగట్ల స్వామి, కార్యదర్శి వనం విశ్వనాథం, మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి 24 వరకు గ్రామసభలు

## ఎంపీడీవో దేవేందర్ రెడ్డి

తరిగొప్పుల జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య) నేటి నుంచి ఈనెల 24 తారీకు వరకు తరిగొప్పుల మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల జాబితాను చదివి వినిపిస్తారని ఎంపీడీవో దేవేందర్ రెడ్డి తెలిపారు వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకంలో భాగంగా రేషన్ కార్డు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, అలా జాబితాలను గ్రామసభలో చదివి వినిపిస్తారని వారు తెలిపారు నేడు అంకుషాపూర్, జాల్బాయ్ తండా, అబ్దుల్ నాగారం, అక్క రాజు పల్లి,22 తేదీన బొంత గట్టు నాగారం, కొత్త తండా, మరియాపూర్, బోజ్య తండా,23 వ తేదీన బోత్తల బర్రె, మాన్సింగ్ తండా, నర్సాపూర్, పోతారం, 24 వ తేదీన తరిగొప్పుల, వచ్య తండా సోలిపూర్ గ్రామాలో ఉదయం 9 గంటలకు గ్రామ సభలు ఉంటాయని, రేషన్ కార్డులో రానీ వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలో తెల్ల కాగితం పైన దరఖాస్తు రాసి సంబంధిత అధికారికి అందించాలని వారు సూచించారు, ఏదైనా సందేహాలు ఉంటే గ్రామ సభలో వచ్చిన అధికారులను వివరాలను అడిగి తెలుసుకోవాలని వారు సూచించారు.

## కె టి ఆర్ నీ కలిసిన బి ఆర్ టి యు

## జిల్లా అధ్యక్షుడు యువరాజు



నర్సంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం రోజున హైద్రాబాద్ లోని తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ నీ కలిసి కార్మికలు ఎదుర్కుంటున్న సమస్యలు గురించి చర్చించారు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు. ఈ సందర్భంగా వారి మధ్య ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలకు చెయ్యడానికి సిద్దంగా ఉండాలని పార్టీ పూర్తిగా సహకరిస్తుంది అని తెలిపినట్టు సమాచారం

# ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వేలేరు మండల కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ టౌన్, జనవరి20, సూర్య న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్బంగా వేలేరు మండల కాంగ్రెస్ నాయకులు మాజి ఉప సర్పంచ్ సద్దాం ఉస్సేన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం హన్మకొండలోఎమ్మెల్యే కడియం శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోవేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, షోడాషపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల స్వాములు, కమ్మరిపేట మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు అక్కల ప్రశాంత్, సలీం మాలిక్ తదితరులు పాల్గొన్నారు...



# క్రీడలకు వేళాయే





## -అట్టహసంగా నిర్వహించనున్న జిల్లాపోలీస్ శాఖ క్రీడోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి -క్రీడాకారులకు టి షర్ట్ లను అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ ప్రతినిధి జనవరి 20,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ లో క్రీడలకు వేళయింది. జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్ కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా పోలీస్ శాఖలో అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ నేత్రుత్వంలో పోలీస్ శాఖ కు నూతనంగా సృష్టించిన జిల్లా పోలీస్ కార్యాలయం పక్కన అందమైన క్రీడా మైదానం లో క్రీడోత్సవాలను అట్టహసం గా నిర్వహించనున్నారు.

నేడు ఉదయం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతులమీదుగా పరేడ్ తో ప్రారంభం జరుగనుంది. మూడు రోజుల పాటు ఈ క్రింది అంశాలలో అధికారులకు, పోలీస్ లకు క్రీడలునిర్వహించబడతాయి. పురుషులకు, మహిళలకు ఉభయులకు 100, 200, 100,1600రన్నింగ్, ఎస్సై ఆపై స్థాయి అధికారులకు 3000, 5000,మీటర్ల రన్నింగ్ తో పాటు లాంగ్ జంప్, షాటపుట్, కారెమ్స్ సింగిల్, డబుల్, చెస్, వాలీబాల్ కబడ్డీ, క్రికెట్, టెన్నికాయిట్, బాడ్మింటన్ డబుల్, సింగిల్స్ కు, టాగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, గన్నీ జంప్ తదితర క్రీడలు 21,22,23 మూడు రోజుల పాటు జరుగునున్నాయి.వివిధ విభాగల క్రీడాకారులకు అథ్లెటిక్స్ కు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ క్రీడా దుస్తులు( ట్రాక్ ) అందించారు.ఈ కార్యక్రమం లో ఏ. ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్,డిఎస్పీ మోహన్,ఆర్.ఐలు అనిల్, భాస్కర్, ,సీఐలుచంద్రమౌళి,హతిరం,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రావుల మురళి ని ఘనంగా సన్మానించిన పట్టణ మున్నూరు కాపు సంఘం



కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): మున్నూరు కాపు సంఘం మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ రాష్ట్ర రవాణా అథారిటీ కమిటీ సభ్యులుగా నియమించిన నేపథ్యంలో సోమవారం రావుల మురళిని పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజ పొడుగు కొమ్మన్న,ఆగే రాము,నల్ల కిరణ్ కుమార్, రేణికుంట్ల సుధాకర్,గొట్టం సుభాష్,గొట్టం లక్ష్మీ నారాయణ,గొట్టం నవీన్, తోట మధుసూదన్, ముత్యాల శివకుమార్, గుంజపొడుగు శ్రీనివాస్, తరాల సుధాకర్,తరాల వెంకన్న, బనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న నలుగురిపై కేసు

భీమదేవరపల్లి, జనవరి 20(మేజర్ న్యూస్ సూర్య):గంజాయి సేవిస్తున్న నలుగురి యువకులపై వంగర పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ దివ్య తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన మల్లమర్రి ప్రణయ్, దుస సాయి కృష్ణ, కోట మహేష్, గడ్డం సాయి వర్మ అనే నలుగురు యువకులు గంజాయి సేవిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి రూ.375 విలువ గల 15 గ్రాముల ఎండు గంజాయి లభించింది. నలుగురిని అదుపులోకి తీసుకొని 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దివ్య తెలిపారు.

# హెచ్ఎం పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

### నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు




భీమదేవరపల్లి, జనవరి 20(మేజర్ న్యూస్ సూర్య):రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ హైస్కూల్ హెచ్ఎం కంబలి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని భీమదేవరపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో హాజరయ్యారు. భోజన విరామంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డిసెంబర్ 21న కొందరు దుండగులు పాఠశాలలోకి చొరబడి హెచ్ఎం పై విచక్షణ రహితంగా దాడికి తెగబడి నెల దాటిన దుండగులపై చర్యలు తీసుకోలేదన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్ కుమార్, స్రవంతి, మాడుగుల నవీన్ కుమార్, ఉమా, విజయలక్ష్మి, లలిత, రూప, సంధ్యారాణి ఉన్నారు.

# హెచ్ఎం పై దాడి పట్ల ఉపాధ్యాయుల నిరసన

కేసముద్రం,జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 23వ తారీకున పాఠశాల వర్కింగ్ అవర్స్ లో బయట నుండి వచ్చిన కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలోని పేద,బడుగు,బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందిస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడిని నిరసిస్తూ సోమవారం కేసముద్రం స్టేషన్ హైస్కూల్ లో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ హెచ్ఎం రాములు పై దాడి చేయడం హేయమైన చర్య అని,గురువును గౌరవించుకునే గొప్ప సాంప్రదాయం ఉన్న ఈ సమాజంలో రాములు సర్ పై భౌతిక దాడి చేయడం, చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం సిగ్గుచేటని, రాజ్యాంగానికి విరుద్ధమని, తక్షణమే రాములు సర్ పై మూక దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి చట్టమైన చర్యలు తీసుకొని,దాడి చేసిన వ్యక్తులపై తక్షణం చర్యలు తీసుకుంటే మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని పాఠశాల ఇంచార్జి హెచ్ఎం గంగుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ




కార్యక్రమములో ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య,బొల్లెద్దు చందర్, నరసింహారెడ్డి, కుమార స్వామి,మధు,మదన్మోహన్,నాగయ్య, శ్రీనివాస్, భద్రా సింగ్, రాజేందర్, నిజామియా, సత్య నారాయణ,శ్రీనివాసులు, లక్ష్మీ కుమారి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగృతి కళాజాత బృందం చే రోడ్డు ప్రమాదాల నివారణ కై అవగాహన సదస్సు





## పాల్గొన్న సీఐ క్రాంతి కుమార్

పరకాల రూరల్ జనవరి 20 మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పరకాల సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నడికుడ మండలం రాయపర్తి గ్రామంలో పోలీస్ జాగృతి కళాబృందం చే రోడ్డు ప్రమాదల నివారణ కై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఈనెల జాతీయ రోడ్డు ప్రమాదాల నివారణ నెలగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. దీనిలో భాగంగా రాయపర్తి గ్రామంలో పోలీస్ జాగృతి కలబృందం వారు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తూ మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ,తాగి వాహనాలు నడపకూడదని అజాగ్రత్తగా వాహనాలు నడపకూడదని పోలీస్ జాగృతి ఉన్నవారు ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే స్త్రీలపై అత్యాచారాలు , సైబర్ నేరాలు, ఎలా అరికట్టాలి మత్తు పదార్థాలు, గుడుంబా తాగడం వల్ల వచ్చే నష్టాలు గురించి వివరించడం జరిగింది. డయల్ 100 ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్ పరకాల ఎస్సై శివకృష్ణ మరియు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొనడం జరిగింది

### మంత్రిని కలిసిన ఎంఎల్ఏ దొంతి



నర్సంపేట, జనవరి 20, మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం రోజున హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసిన ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి, ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంకి సంబంధించిన వివిధ అంశాలపై, పలు విషయాలపై మంత్రి తుమ్మల దృష్టికి తీసుకు వెళ్లిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

## కొట్టుకున్న కేసులో ఒకరికి జైలు

శాయంపేట, జనవరి 20, ( సూర్య న్యూస్ ) : దామెర మండలం పులకుర్తి గ్రామానికి చెందిన దుబాసి రంజిత్ ఏ రజనీకాంత్ కొట్టుకున్న కేసులో వారెంట్ కాగా సోమవారం కోర్టులో హాజరు పరచినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు .మెజిస్ట్రేట్ ఈనెల 28వ తేదీ వరకు రిమాండ్ విధించిగా పరకాల సబ్ జైలుకు పంపించిన్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

### మృతుని కుటుంబానికి చేయూతనందించిన వాంకుడోత్ కొమ్మాలు



గూడూరు జనవరి 20 మేజర్ న్యూస్ (సూర్య ) మండల కేంద్రంలోని చంద్రు గూడెం వాసి తాటి ఎల్లయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని.పరామర్శించి.70 కిలోల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి,జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్,యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము, మండల శ్రీను,షాజహాన్,బెజ్జం వెంకటేష్, బెజ్జం మధుకర్,అరకాల కళ్యాణ్,బోడ టంగు,కురింద కళ్యాణ్, నాంచారి వినయ్,కాంతా చారి,పంజారబోయిన శ్రీను,నాయకులు పాల్గొన్నారు.